**నిజప్రతి :**

విషయం : నగరపంచాయతి కల్వకుర్తి - పట్టణ పరిదిలో అనుమతి లేని మంచినీటి కుళాయి కనెక్షన్‌లకు ఫీజు వసూలు చేసి రెగ్యులరైజ్ చేయుటకు మరియు రెసిడెన్సియల్, కమర్షియల్ కుళాయి నెలసరి చార్జీలు పెంచుటకు పరిపాలనా ఆమోదము - గురించి

నిర్ధేషము: గౌరవ చైర్‌పర్సన్ గారి మౌఖికాధేశానుసారం

పై విషయముననుసరించి తమరికి తెలియజేయునది ఏమనగా పట్టణ పరిదిలో నగరపంచాయతి అనుమతి లేకుండా మంచినీటి కుళాయి కనెక్షన్‌లు తీసుకున్న వారినుండి ఫీజు వసూలు చేసి రెగ్యులరైజ్ చేయుటకు ఫీజులు ఈ క్రింది విదముగా వసూలు చేసి రెగ్యులరైజ్ చేయవలసి ఉన్నది.

| | | |
|---|---|---|
| 1. | బిలో పావర్టీలైన్ (స్లమ్ ఏరియా) వారితో | రూ. 1500/- లు |
| 2. | అబో పావర్టీ లైన్ వారితో | రూ. 3000/- లు |
| 3. | కమర్షియల్ కనెక్షన్ వారితో | రూ. 6000/- లు |

మంచినీటి కుళాయి కనెక్షన్‌లకు నెలసరి ఫీజులు ఈ క్రింది విదముగా పెంచవలసి ఉన్నది.

| | | |
|---|---|---|
| 1. | రెసిడెన్షియల్ కుళాయి కనెక్షన్‌లకు | రూ. 100/- లు |
| 2. | కమర్షియల్ కుళాయి కనెక్షన్‌లకు | రూ. 500/- లు |

కావున పై విదముగా ఫీజులు వసూలు చేసి అక్రమ కుళాయి కనెక్షన్‌లు రెగ్యులరైజ్ చేయుటకు మరియు రెసిడెన్షియల్, కమర్షియల్ కుళాయి కనెక్షన్ వారితో నెలసరి ఫీజులు వసూలు చేయుటకు పరిపాలనా ఆమోదం కొరకు గౌరవ కౌన్సిల్ యందు ప్రవేశపెట్టనైనది.

**తీర్మాణం నెం. 148 తేది. 27.10.2016**

**"నగరపంచాయతి కల్వకుర్తి పట్టణ పరిదిలో పై విదముగా అక్రమ కుళాయి కనెక్షన్‌లు రెగ్యులరైజ్ చేయుటకు మరియు రెసిడెన్షియల్, కమర్షియల్ కుళాయి కనెక్షన్ వారితో నెలసరి ఫీజులు వసూలు చేయుటకు గౌరవ కౌన్సిల్ తీర్మాణించి ఆమోదించనైనది."**

సం/-

చైర్‌పర్సన్

//నిజ ప్రతి//

కమీషనర్,
కల్వకుర్తి నగరపంచాయతి